


# అల్లుళ్ళూ-ఆబోతులూ

"అల్లుడు" అంటే —

రామయ్య నిర్వచనం దశమ గ్రహం కాదు— జలగ!

గ్రహ ప్రభావం కొద్ది కాలమే. కాని జలగ ఆఖరి రక్తపు చుక్క వరకూ పీల్చేస్తుంది.

సురేఖ నిర్వచనం— ఆబోతు!

ఆబోతు చేసేది రెండే పనులు— నోటికి అంది నంతా తినడం, తర్వాత సంతానోత్పత్తి! అల్లుడూ అంతే.

ఆబోతు నష్టంకలుగజేసినా, ఎవరూ దాన్నికొట్టరు. పైగా శివుని అవతారంగా పూజిస్తారు. అల్లుణ్నీ అంతే!

రచయిత్రి అవాలన్న ఉబలాటంతో నిజానికి సురేఖ 'అల్లుళ్ళూ—ఆబోతులూ' పేరిట ఒక కథకూడా రాసింది కాని తనకే నచ్చక మూలపడేసింది.

పెద్దల్లుడు రాంగోపాల్ భార్యాబిడ్డలతో పండక్కి వారం ముందే రామయ్య ఇంట దిగాడు.

పెళ్ళయి పది సంవత్సరాలు గడిచినా, అల్లుళ్ళు ఇంకా అత్తవారింట పడి దోచుకు తినడం ఏం న్యాయమో అర్థం కాదు రామయ్యకు. అయినా ప్రతి పండగకూ వాళ్ళని ఆహ్వానించక మానడు. వాళ్ళు రాక మానరు!

కాని ఈ సారి రెండో అల్లుడికి కోపం వచ్చింది. అతని కుటుంబం రాలేదు. మూడో అల్లుడు మురళి.

## ప్రఫులచంద్ర

ముందుగా భార్య సుమిత్రని పంపాడు. నేడో, రేపో అతడూ వస్తాడు.

పెళ్ళి అయాక మొదటి పండుగ ఇదే కనుక బాగా మర్యాదలు జరపాలని రామయ్య మనసులో ఉంది. కాని పక్షపాతం చూపితే పెద్దల్లుడు ఇల్లు పీకి పందిరి వేస్తాడు. "అబ్బబ్బ! చచ్చిపోతున్నాం. గదిలో ఫాన్ పెట్టించండి, మామగారూ! రాత్రంతా దోమలు ఒక ఔన్సు రక్తం పీల్చేసి ఉంటాయి." గలగల నవ్వుతూ అన్నాడు రాంగో— రక్తం ఖరీదు కట్టి ఆ డబ్బు కూడా వసూలు చేసేట్టు! అన్నాడు గాని పక్క గదిలో కబుర్లు చెప్పుకుంటున్న ఆడ వాళ్ళ మధ్య సురేఖ కనిపించగానే ఫాన్ సంగతి మరిచి అక్కడకు వెళ్ళాడు.

సుభద్ర— ఈమధ్య తాను చేయించుకున్న నగలూ, కొన్న చీరలూ—ఎగ్జిబిషన్ పెట్టేసింది. తన సౌభాగ్యం చూచి అమ్మ నోరు తెరిచి మురిసి పోతూంటే సగర్వంగా భర్తవైపు చూసింది సుభద్ర. తన గొప్పతనం మరింత చాటుకోవడానికి "మరి నీ మొగుడేం చేయించాడే?" సుమిత్రను ఎగతాళిగా అడిగింది సుభద్ర.

సందర్భం కుదరాలి కాని తన హోదా చాటుకో కుండా ఉండలేడు రాంగో.

"మా తమ్ముడుగారు నగలేం కొనగలరు? నవలలైతే కొనగలరు!" దర్పంగా జోక్ చేశాడు.

మురళి లెక్చరర్ మరి.

నవ్వేసి వూరుకుంది సుమిత్ర. ఆమెని రెండే ఆయుధాలు.—మందహాసమూ, మవునమూ!

నగలేమీ లేకుండా బోసిగా ఉన్న చెల్లెలిపట్ల జాలి కురిసిపోయింది సుభద్ర.

"సుమీ! మనం కాస్త మెత్తగా కనిపిస్తేచాలు ఈ మగ మహారాజులు జీతం అంతా జల్సాచేసి మన చేతికి చిప్పా, దొప్పా ఇస్తారు.. మనం తెలివిగా కొంగు ముడి గట్టిగా బిగించి రాబట్టుకోవలసిన వన్నీ రాబట్టుకోవాలి. కావాలంటే ఆ బిగింపులన్నీ నేర్పు తాను. నేర్చుకో. నే నీ నగలన్నీ అలాగే సంపాదించా" అంది భర్తవైపు మురిపంగా చూస్తూ.

రాంగో ముసిముసి నవ్వులు చిందించాడు భార్యకు సమర్థింపుగా.

"సుగుణ కూడా వచ్చి ఉంటే బాగుండేది... రమ్మని టెలిగ్రాం ఇవ్వలేక పోయారా?" చీరలు పెట్టెలో సర్దుకుంటూ అంది సుభద్ర.

చెల్లి రాలేదన్న బాధకంటే ఆమె కొత్తగా ఎంత దిగేసుకుందో, ఎంత పోగేసుకుందో— వివరాలు తెలియనందుకు మరింత బాధగా ఉందామెకు.

రెండో అల్లుడు స్కూటర్ కొనడానికి రెండు వేలు సర్దుబాటు చేయమని ఉత్తరం రాశాడు కానీ తమ ఆర్థిక పరిస్థితి బాగులేక వీలుపడదని రామయ్య జవాబు రాశాడు.

"వాళ్ళకు కోపం వచ్చింది కాబోలు. పండక్కి రాలేమని రాశారు" అంది లక్ష్మమ్మ దీనంగా. ఆమెకు బాధగానే ఉంది సుగుణ రాలేదని.

తమ్ముడు గారు రెండు వేలకు గాలం వేశారని తెలియగానే తానొక గాలం సిద్ధంచేశాడు రాంగో.

"డబ్బు ఇబ్బంది అందరికీ ఉంటుందత్తగారూ! తిండికి గతిలేక అత్తారింటికి రాడు కదా ఏ అల్లుడూ. మా ముచ్చట్లు మీరు ముచ్చటగా తీర్చాలి. పండుగలు రోజూ రావుకదా! ఏడాది కొకసారి!" రాని తమ్ముడు గార్ని బలపరుస్తూ, తనకూ రెండువేలు— అప్పుగానే—కావాలని కోరిక బయట పెట్టాడు రాంగో.


రాబోతున్న కన్నీరు దాచుకోడానికి, చివుక్కున వెనుదిరిగి, భర్తకు చెప్పడానికి వెళ్ళింది లక్ష్మమ్మ.

ఈ పల్లెటూళ్ళో ఏమీ తోచడం లేద... ...టౌను వెళ్ళి సినిమా చూసి వస్తాం. డబ్బు లివ్వన...

స్క్రీన్ చదవండి

సుప్రసిద్ధ సినిమా వార పత్రిక

పురుషులందు పుణ్యపురుషులు వేరయా



'తెల్లనవన్నీ పాలనవు - నల్లగా వుండదానికి సాధ్యంలేదు. రంగునుబట్టి పాంసవ్వత్యతను నిర్ణయించలేము. 'మెజస్టిక్'లాగే వుంటే అన్నిరకాల మిల్క్ బాయిలర్స్ ఒకేలా వుండవు. ఒక్క మెజస్టిక్ మిల్క్ బాయిలర్స్ విశిష్టమైన అల్యూమినియం అల్లాయ్‌తో డీప్‌డ్రాయింగ్ విధానంతో తయారైనాయి. అందుచేతే మెజస్టిక్ మిల్క్ బాయిలర్స్ విశిష్టతకు ISI గుర్తును కలిగివుంటాయి. మీరు మెజస్టిక్ బాయిలర్ అభిలషించారంటే విజ్ఞానవంతమైన విషయం అన్నమాట.




IS:1660

ISI

మెజెస్టిక్

మిల్క్ బాయిలర్

దీర్ఘకాలపు మన్నిక - ఉత్తమసేవ

తాతగార్ని వేధిస్తున్నారు నందూ సుందూ. వాడిక్కి వాళ్ళ వయసులు ఎనిమిది, ఆరు. కానీ ఇద్దరూ ఇద్దరే—పిల్ల రాక్షసులు.

కొడుకుని సాయం ఇచ్చి ఆ పిల్ల రాక్షసులను పట్నం పంపి అమ్మయ్య అని నిట్టూర్చేటంతలో అల్లుడి కోరిక వెల్లడించింది లక్ష్మమ్మ.

తల పట్టుకుని కుర్చీలో కూలబడ్డాడు రామయ్య.

మరునాడు మురళి రాకతో ఇంటి వాతావరణమే మారిపోయింది. పండుగ కళ అతనితోనే వచ్చింది.

మురళి కలుపుగోలు మనిషి. చిలో పాలో మని కబుర్లు చెబుతూ, అందరికీ నవ్వులు పంచుతుంటే అల్లుళ్ళలో ఇంత మంచి వాళ్ళుంటారా? అని ఆశ్చర్య పోయారు రామయ్య, లక్ష్మమ్మ.

అత్తగారనా, భార్య, మరదలా అని లేదు. అందరితోనూ సరదాగా కబుర్లు చెప్పేస్తూ వారి పనులలో తనూ ఒక చెయ్యి వేస్తూ ఉంటాడు మురళి.

సుమిత్ర వాకిట ముగ్గులు పెడుతుంటే తనూ సాయం చెయ్యబోయాడు. చుక్కలు గట్టిగా, గీతలు గట్టుల్లా తయారైనాయి!

"మహాశయా! మీరు చేతులు కట్టుకుని అలా బుద్ధిగా కూర్చోండి. అదే పది వేలు" విసుక్కుంది సుమిత్ర.

అమాయకంగా ముఖం పెట్టి, బడి పిల్లాడిలా చేతులు కట్టుకుని వినయంగా నిలబడిన అతని తీరు చూస్తే నవ్వాగింది కాదు సుమిత్రకు.

సంక్రాంతి గ్రీటింగ్ కార్డు మీద బాపు చిత్రంలా మనోహరంగా ఉన్న ఆ దృశ్యాన్ని చూస్తూ మైమరిచి పోయింది సురేఖ!

శీతకాలంలో వలస వెళ్ళిన పక్షులు, వసంతంతో పాటు తిరిగి వచ్చి తమ గూళ్ళను చేరుకున్నట్లు రామయ్య, లక్ష్మమ్మల హృదయంలో మళ్ళా ఆనందం చిగురించింది.

మరునాడు. . .

అత్తగారు గారెలు వండుతుంటే సుమిత్ర తనూ, సురేఖనూ పిలుచుకువచ్చి, "అమ్మ ఒక్కతే కష్టపడుతోంటే, కబుర్లు చెప్పుకుంటూ కూర్చున్నారా మీరేం కూతుర్లు?" అంటూ బలవంతంగా అత్తగార్ని పనిలోంచి డిస్మిస్ చేసేశాడు.

"అత్తగారూ! ఇలా కుర్చీ వేసుకుని బెత్తం పుచ్చుకుని కూర్చోండి. ఎవరైనా కిక్కుర్మంటే ఒక్కటి అంటించండి" అంటూ సురేఖ నెత్తిన ఒక్కటి మొట్టాడు.

గది నిండా నవ్వు పువ్వులు గుబాళించాయి. ఆనందాన్ని భరించలేని లక్ష్మమ్మ కళ్ళు ఒత్తుకు "పది కాలాల పాటు ఈ జంటను చల్లగా చూడు తండ్రీ!" అని మనసులో భగవంతుని ప్రార్థించింది.

సురేఖ మూలపారేసిన కథ మురళి కంటబడింది. అంతే. దాని లోని డైలాగులు చదువుతూ ఆమెను ఆటలు పట్టించాడు. ఒకటిస్వర రోజుల్లోనే ఇంటిల్లిపాది అందరికీ ఆరాధ్య దైవం అయిపోయాడు మురళి. ఇంట్లో వాళ్ళే కాదు. ఇరుగు పొరుగులు కూడా అతనిని పొగడుతుంటే రాంగోకే మహా కంటగింపుగా ఉంది.

నగలూ, ఖరీదైన చీరలూ లేకపోయినా సుమిత్ర కళ్ళలో ఎంత వెలుగు! చిరునవ్వులో ఎంత ఆకర్షణ! భర్త వచ్చిన తరవాత ఆమె మరీ వెలిగి పోతున్నది.

దీనికే ఉన్నాడు మహా బోడి మొగుడు!

అన్నీ ఉన్నా భద్రలో అంత ఆకర్షణ లేదు ఎందుకని? వెలుగు లేని కళ్ళు! మొట్టమొదట ముఖం. కృత్రిమ నవ్వు!

ఇలా సాగిపోతున్న రాంగో ఆలోచనలు తెగి పోయాయి. వరండాలోని సురేఖ ఎందుకనో కిసుక్కున నవ్వింది. పక్కనే ఉన్న మురళి గాడేదో వాళ్ళకి జోక్ వేసే ఉంటాడు.

తనతో కట్టె విరిచినట్లు మాట్లాడే సురేఖ అలగాడి చుట్టూ బొంగరంలా తిరుగుతున్నది. తెగ షోకు చేసి పోతున్నది.

ఎవరూ తన ఉనికినే గుర్తించడం లేదు.

ఇది మరింత బాధాకరంగా తోచింది రాంగోకి. ఇక విజృంభించాలి అని నిర్ణయించుకున్నాడు.

"ఏం మరదలు పిల్లా!" రంకె వేశాడు.

సురేఖ నవ్వు ఆగిపోయింది. మురళి దరహాసం ఆరిపోయింది.

"ఒళ్ళు పొగ రెక్కిందా? కళ్ళు మూసుకు పోయాయా? నా మీద కథ రాసేటంత దాన వైనావా నీవు? నేను ఆబోతునా? ఎంత పొగరే నీకు?" వీరభద్రుడు పూనినట్టు వీరాంగం ఆడుతున్నాడు రాంగో.

ఈ రభసకు ఎక్కడి పనులు అక్కడే వదిలేసి, ఇంట్లోంచి అందరూ వరండా మీదకు వచ్చేశారు. ఇరుగు పొరుగు వాళ్ళు కూడా గుమిగూడుతున్నారు.

"మామగారూ! ఇదేనా మర్యాద? మేం మీ కళ్ళకు ఆబోతుల్లా కనిపిస్తున్నామా? ఇలా అవమానించడానికేనా మమ్మల్ని రప్పించారు? పద, భద్రా, ఇక ఒక్క క్షణం ఈ ఇంటిగాలి పీల్చకూడదు —అలా చూస్తావేం? పెట్టె, బేడా సర్దేయ్!"

ఈ హంగామా చూచి విశ్వా త్రాడై పోయాడు రామయ్య. గుమిగూడుతున్న జనం ముందు తల తీసేసినట్టుంది అతనికి. బ్రతిమాలుకొని రాంగోని ఇంట్లోకి లాక్కుపోయాడు.

తలవాల్చి జోటజోట కన్నీళ్ళు కారుస్తున్న సురేఖను జుత్తు పట్టి లోనికి ఈడ్చుకవచ్చి రాంగో కాళ్ళ ముందు పడేశాడు.

"ముదనష్టపుదానా! మన ఇంటా, వంటా లేవు కదే ఈ రాతలూ, కూతలూ! ఇందుకేనా నిన్ను చదివిస్తున్నది?" అంటూ నీవు చెళ్ళు మనిపించాడు రామయ్య.

మురళి అడ్డుకోకపోతే సురేఖ ఆ దెబ్బలకు చచ్చి పోయేదే!

"అన్నయ్యగారూ! శాంతించండి... చిన్నపిల్ల... ఉబలాటం కొద్దీ కథ రాసింది ... అవమానించడానికి కాదు ..." సర్దిచెప్పబోయాడు మురళి.

"తమ్ముడుగారూ! తమరు వంటింట్లో గారెలు వండుకోండి. ముగ్గులేసే పెళ్ళానికి సాయంచేసు కోండి సంతోషిస్తాం కాని, మీ ఆడంగి నీతులు నాకు వద్దు." విసురుగా గదిలో దూరి డబేల్‌మని తలుపులు మూసుకున్నాడు రాంగో.

రాకరాక వచ్చిన వసంతం ఒక్క రోజుతోనే వాడి పోయింది. చండప్రచండ వడగాడ్పు ఆ ఇంటి నవ్వు పువ్వుల్ని క్షణంలో మాడ్చివేసింది. హృదయాలు బీళ్ళుపడ్డాయి.

అంతా గాంభీర్యం ... అంతా నిశ్శబ్దం ... సురేఖ ఎక్కిళ్ళు తప్ప!

ఒక గంట గడిచింది.

భోజనాల వద్ద ...

రాంగో శాంతించినట్టే కనిపించాడు.

"నా కీసారి పండుగ బహుమతి వద్దు" అని ప్రకటించాడు రాంగో.

రామయ్య ఎంతగానో సంబరపడిపోయాడు కాని అతని సంతోషం క్షణికమే అయింది.

"సుందరా, సుందరా— టేప్‌రికార్డరు కావాలని ముచ్చటపడుతున్నారు. దాని ఖరీదుమహా అయితే రెండు వేలు .. ఈసారి బహుమతి మీ మనుమలకు ఇచ్చుకోండి." ఎంతో ఉదారంగా అన్నాడు రాంగో.

రామయ్యకు గుటక పడలేదు. "డబ్బు కిబ్బందిగా ఉంది, అల్లుడుగారూ! కలిగినంతలో బట్టలు పెడ తాను..." అతని మాట గొంతులోనే ఉంది.

చట్‌మని లేచాడు రాంగో. విస్తరి విసిరి కొట్టాడు. వీరభద్రావతారమే దాల్చాడు.

"ముష్టివాడికి పడేసినట్టు బట్టలు పడేస్తారా? స్నేహితుల ముందు ఎంత తలవంపులు! మీ అమ్మాయికి యాభై కాసుల బంగారం, వంద పట్టుచీరలు, యాభై వేలు రెడీ కాష్ ఇచ్చి కళ్ళలో పెట్టుకుని చూసుకుంటున్నా. నేను మీ అమ్మాయి కిచ్చిన హోదాను బట్టి మీరు నా కిచ్చే బహుమతి ఉండాలి. పెళ్ళాం చేతికి గాజులైనా చేయించని ఏ నికృష్టుడికో ఇచ్చుకోండి ఆ బట్టలు నాకు టేప్‌రికార్డరూ, ఫ్రిజ కొనుక్కోడానికి రెండు వేలు — అప్పుగానే అనుకోండి— ఇవ్వందే ఈ ఇంటిలో పచ్చి మంచినీళ్ళు అయినా ముట్టను."

చాణక్య శపథంచేసి, గదిలో దూరాడు. సుభద్ర రాగాలు తీయడం మొదలు పెట్టింది.

రామయ్య ఒప్పుకోక తప్పలేదు.


# మొటిమలా?

## మొటిమలనుండి కాపాడుకోండి - రక్త శుద్ధి పట్ల జాగ్రత్త పడండి

రక్తం చెడిపోయినట్లయితే మొటిమలు, నిడుము మొదలయినవి కలుగుతాయి. ముఖ సౌందర్యాన్ని పాడు చేస్తాయి. వీటిని సమర్థవంతంగా నయం చేస్తుంది సాఫీ. సాఫీలో ఉన్న 24 వనమూలికలు, ఇతర ఔషధాలు రక్తాన్ని శుద్ధి చేస్తాయి. శరీర ఆరోగ్య వ్యవస్థను పరిశుభ్రం చేసి చర్మాన్ని కోమలంగా ఉంచుతాయి.

సాఫీ వల్ల ఆరోగ్యానికి మరే దుష్ప్రభావాలు ఉండవు.






సాఫీ

Hamdard

## FOR A BETTER JOB
JOIN
## CORRESPONDENCE COURSES

**DIPLOMA & OTHER COURSES**

- AIBM
- AMIBM
- C. A. (ENTRANCE)
- COMPANY SECRETARY (PREL)
- BUSINESS MANAGEMENT
- BUSINESS & INDST. MGT.
- HOTEL MANAGEMENT
- EXPORT MANAGEMENT
- PERSONNEL MANAGEMENT
- ADVERTISING & P.R.
- SALES MANAGEMENT
- MARKETING MANAGEMENT
- ACCOUNTANCY
- LL.B.
- M.Ed.
- TEACHER TRAINING
- LIBRARY MANAGEMENT
- APPLIED PSYCHOLOGY
- GIFTED CHILD EDUCATION
- JOURNALISM
- GOOD ENGLISH
- HOMOEOPATHY
- PRIVATE SECRETARY
- RAPID SHORTHAND
- PERSONALITY DEVELPMENT
- MEDICAL REPRESENTATIVE

Audio Visual-132

**JOB GUIDANCE PROVIDED (FREE)**

Few Scholarships are awarded to needy/bright students.
For details, send a self-addressed envelope to Director :

**ACADEMY OF CAREERS GUIDANCE**
4/177, Subhash Nagar, New Delhi-110 027
Hony. Director S. K. KAPOOR. B.Sc., M.A., M. Ed., M. Phil., M.I.H., AMIBM



పాతికేళ్ళుగా విశేషఖ్యాతి పొందిన ఏకైక పుస్తకం

మీరు కూరలు, పచ్చళ్ళు, పొడులు, స్వీట్స్, హాట్స్ ఇంకా కూల్ డ్రింక్స్ .... ఏవి తయారుచేసుకోవాలనినా

శ్రీమతి మాలతీ చందూర్ గారి

**వంటలు - పిండి వంటలు 18-00**

(426 రకాల వంటకాల పుస్తకం)

18 రూ॥ లకే కొని తయారుచేసుకోండి రుచికి రుచీ, చౌకకు చౌకా తృప్తికి తృప్తి వుంటుంది.

మీకు మాంసాహార పుస్తకం కావాలంటే

శ్రీమతి లక్ష్మీ ప్రసన్నం గారి

**పలావ్ - కుర్మా వంటకాలు 9-00**

మీకు శాకాహార మాంసాహార కూల్ డ్రింక్సు కలిపిన పుస్తకం కావాలంటే

జయలక్ష్మి గారి

**వంటలు - వార్పులు 8-00**

అన్ని షాపులలోనూ దొరుకుతవి. లేదా పుస్తకం ధర M.O. పంపండి

**క్వాలిటీ పబ్లిషర్స్, విజయవాడ-2.**


"అడగ్గానే పరేనంటే నీకా మర్యాద దక్కేది? నాకు కంటిశోష తప్పేది. అక్కడ బోర్ కొట్టి చస్తున్నాం. పట్నం పోయి సినిమా చూసి అక్కడే భోజనం చేసి వస్తాం" అంటూ బాత్‌రూమ్‌కి వెళ్ళాడు.

ఖర్చులకు సుభద్ర చేతిలో వందరూపాయలు పెట్టాడు రామయ్య.

పిల్లలకు: ముస్తాబుచేస్తూ "ఆయనకు అనవసరంగా కోపం తెప్పించారు" అని గొణుగుతూనే ఉంది సుభద్ర.

"నీవు కూడా ఒక అత్తవైతేగాని, నా బాధ తెలియదు" అంది లక్ష్మమ్మ జీవంలేని నవ్వు నవ్వుతూ.

"నాకు ఇక అమ్మాయిలు పుట్టరా? అల్లుళ్ళు రారా? అప్పుడు నేను నీలా దేబిరిస్తానేమిటి? రెక్కల కష్టం మీద బతికే జీతగాడికెంత మర్యాద ఇవ్వాలో, లక్షాధికార్లను ఎలా చూసుకోవాలో నాకు నీ కంటే బాగా తెలుసులే" మురళి వైపు వోరగా చూస్తూ విసవిస భర్తకు తువ్వాలు అందించడానికి వెళ్ళి పోయింది సుభద్ర.

బాణాలన్నీ దిగమింగి చిద్విలాసంగా కూర్చున్నాడు మురళి.

పావుగంటలో వాళ్ళు బయటకు పోగానే ఇంట్లో తుఫాన్ వెలిసినట్లయింది.

"అంతడబ్బు ఎక్కడి నుండి తెస్తారు?" దిగులుగా అడిగింది లక్ష్మమ్మ.

"ఇంకా ఐదెకరాలూ, ఈ ఇల్లూ మిగిలాయికదా!" విషణ్ణంగా నవ్వి బయటకు నడిచాడు రామయ్య అప్పు పుట్టించడానికి. వంటగదిలో దూరి మనసుతీరా ఏడ్చేసింది లక్ష్మమ్మ.

అప్పుపుట్టినట్టుంది. అరగంటలో తిరిగివచ్చాడు రామయ్య.

మురళికూడా వంద ఇచ్చి పట్నంలో సినిమా చూచి రమ్మన్నాడు. మురళి వద్దంటున్నా వినిపించుకోలే దాయన. ఇద్దరు అల్లుళ్ళనూ ఒకేలా గౌరవించాలంటూ, పట్టుపట్టి వాళ్ళను బయలుదేరదీశాడు. వాళ్ళతో సురేఖా బయలుదేరింది.

పట్నంలో వాళ్ళు సినిమాకు వెళ్ళలేదుగాని, కాసేపు షాపింగ్ చేసుకొని పార్కులో కబుర్లు చెప్పుకుంటూ కూర్చున్నారు.

మాట్లాడుతున్నదేగాని సురేఖ హృదయం బరువుగానే ఉంది. వీపు నొప్పిగానే ఉంది.

"నన్ను క్షమించు, సురేఖా! ఈ రగడకు కారణం నేను" అన్నాడు మురళి బాధగా.

"నాన్న కొట్టినందుకూ, బావ తిట్టినందుకూ కాదు, బావా, నా బాధ. మా కుటుంబ భవిష్యత్తు తలచుకుంటేనే బాధగా ఉంది. మాకు అన్నయ్య లేడు. తమ్ముడి చదువు పూర్తికాలేదు. ఆస్తి హరించుకు పోతున్నది. వారంలో ఎన్ని రోజులు మేము సంతృప్తిగా భోజనం చేస్తున్నామో నీకు తెలుసా, బావా? మాకు మంచిబట్టల్లేవు. చదువు కుందా మంటే పుస్తకాలులేవు. సినిమాలూ సరదాలూ అనలే లేవు. అర్ధాకలితో జీవచ్ఛవాలలా బ్రతుకుతున్నాం. అయినా అల్లుళ్ళకు — ఆస్తి కరిగించి

రాజలాంఛనాలు జరుపుతున్నాం. వాళ్ళ ముచ్చట్లన్నీ వాళ్ళవి. కాని మేం ... మేం ... చచ్చినా వాళ్ళ వాళ్ళ కక్కర్లేదు. అల్లుళ్ళుకదా! ఆఖరి రక్తపు బొట్టు పీల్చే వరకూ విశ్రమించరు! మా రక్తం అంత రుచిగా ఉంటుందా, బావా!"

పార్కు కనుక ఆమె స్వరం తగ్గించి మాట్లాడుతున్నది. కాని ఆవేశంలో అప్పుడప్పుడూ స్వరం తీవ్రంగా కంపించి పోతున్నది. సుమిత్ర మాత్రం శ్రోతగానే మిగిలింది. అదే మందహాసం! అదే మవునం!

"నాన్న పొలం తనఖా పెట్టి అప్పు తెచ్చారు. తీర్చలేక పొలం అమ్మేస్తారు. మేం రోడ్డున పడతాం. మా భవిష్యత్తు ఏమిటి? ఆలోచిస్తుంటే పిచ్చి పట్టేటట్టుంది. మాకొక అన్న ఉంటే, వాడు చుక్కానిని తన చేతుల్లోకి తీసుకుని మమ్మల్ని ఒక ఒడ్డు చేర్చేవాడు. అన్నలోని ఆత్మీయత నీలో నిపిస్తోంది, బావా! చేతులెత్తి మొక్కుతా. మమ్మల్ని ఒక ఒడ్డు చేర్చు బావా! ..."

బరువుగా జారుతున్న కన్నీటిని ఆపుకోడానికి ముఖం దాచుకుంది సురేఖ. చాల సేపటి వరకూ ఆమె తల ఎత్తనేలేదు.

ఏమీ చేయలేని నిస్సహాయతతో మురళి తల వాలిపోయింది.

"నా మట్టుకు నేను పండుగ బహుమతికోరను" అన్నాడు అర్ద్రంగా.

సుమిత్ర ఏమీ అనలేదుకాని అర్థింపుగా భర్త వైపు చూసింది.

తన చేతగానితనం మీద తనకే కోపం వచ్చి— ఇప్పుడే వస్తానని — లేచి వెళ్ళిపోయాడు మురళి.

వెళ్ళినవాడు గంట తరవాత వచ్చాడు. చేతినిండా ఏవో పాకెట్స్! అప్పటికి సురేఖ తేరుకుంది. అక్కా చెల్లెలు నవ్వుతూ కబుర్లు చెప్పుకుంటున్నారు.

"కాబోయే రచయిత్రికి కానుకలు" అంటూ పాకెట్స్ సురేఖకు అందించాడు — నవలలూ, ఖరీదైన పెన్, స్వీట్లు.

అల్లుళ్ళకు చెరో రెండువేలూ, రాంగోకి అప్పుగా మరో రెండు వేలూ ఇచ్చాడు రామయ్య. ఇష్టమయినది కొనుక్కోమని.

మరే కల్లోలమూ లేకుండా పండుగ మూడు రోజులూ గడిచిపోయాయి. రేపే ప్రయాణం ...

అంతలో సర్పంచ్‌గారి పాలేరు వచ్చాడు— బెజవాడ నుండి రాంగో తమ్ముడు ఫోన్ చేశాడట— అన్నతో మాట్లాడడానికి. హడావుడిగా సర్పంచ్‌గారింటికి వెళ్ళిన రాంగో విషణ్ణ వదనంతో తిరిగి వచ్చాడు. గంభీరంగా గదిలో దూరాడు.

హైదరాబాద్‌నుండి ఆదాయపు పన్ను స్పెషల్ స్క్వాడ్ అధికారులు రాంగో ఇంటిమీద మెరుపు దాడి చేసి ముఖ్యమైన పత్రాలను స్వాధీనం చేసుకున్నారట. నగల సేఫ్‌ని సీల్ చేశారట. అతడి అత్తవారింట్లో ఇంకా నగలేమైనా దాచి ఉంటాడేమోనన్న అనుమానంతో అధికారులు రామయ్య ఇంటిమీద కూడా దాడిజరిపే అవకాశం ఉందట— అదీ ఫోన్ సమాచారం ...

అంతకుముందు ఆబోతులా రంకె వేసిన రాంగో ఇప్పుడు పిల్లి అయిపోయాడు. దడ! వణుకు! చెమటలు. "భద్రా! ఆ నగలన్నీ సురేఖకు ఇచ్చేయ్. మామగారూ! వాళ్ళు వస్తే ఈ నగలన్నీ మీవేనని చెప్పండి." చేతులు పట్టుకొని దీనంగా బతిమాలుతున్నాడు రాంగో.

సుభద్ర వెక్కి వెక్కి ఏడుస్తున్నది. ఏం చేయడానికీ పాలు పోక ఊగిసలాడుతున్నాడు రామయ్య.

కానీ సురేఖ ఊరుకోలేదు. "మీ ధర్మమా అని ఇప్పటికే మేం మింగమెతుకు లేక మిగిలాం. ఈ నగలు మావని చెప్పుకుంటే మీకు పడే శిక్ష ఏదో మాకు పడుతుంది. అప్పుడు వచ్చి సానుభూతి చూపి, మీ నగలు మీరు పట్టుకెళ్తారన్న మాట! ఎంత స్వార్థం! నేను చచ్చినా ఒప్పుకోను. నిజం చెప్పేస్తాను." తీవ్రంగానే ఉంది.

ఆలోచనకూ, వాదనకూ అవకాశం లేదు. అధికారులు ఏ క్షణంలోనైనా రావచ్చు. ఈ నగల్ని ఒదల్చుకుంటే పెను భారం, దానితో పాటు

ఆ./VB/3/TEL

పైగా బహుమానము రూపాయలు 1,00,000

సులభంగా ఎలా
అదృష్టమును
పొందగలరో చూడండి.

వైశ్యా బ్యాంకు
స్వర్ణోత్సవపు క్యాష్ సర్టిఫికేట్లు!
నేడే మా నూరు రూపాయల
క్యాష్ సర్టిఫికేట్లను కొనండి.
అది కేవలం 63 నెలల్లో
ఎలా రు. 152/50గా
పెరుగుతుందో గమనించండి.
10% వడ్డీని మాత్రమేకాక
సిరిసంపదలను పొందండి

ది వైశ్యా బ్యాంకు లిమిటెడ్
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు
72, సెయింట్ మార్క్స్ రోడ్డు, బెంగుళూరు-560 001
చేర్మెన్ : టి. కె. కె. భగవత్

జాల్మానా శిక్ష కూడా తగ్గుతాయి.

దేవుడిలా మురళి కనిపించాడు. అతడు చెబితే సురేఖ ఒప్పుకోవచ్చు. మురళి చేతులు పట్టుకొని ఏడ్పు మొదలుపెట్టాడు రాంగో.

ఒకక్షణం ఆలోచించాడు మురళి.

"ఒడిన గారూ! ఆ నగలు ఉంటే అధికారులు ఎలాగూ పట్టుకుపోతారు. కనీసం వెళ్ళికిచ్చానన్న సంతృప్తి అయినా మీకు మిగిలి ఉంటుంది. వాటిని సురేఖ కిచ్చేయండి. తాత్కాలికంగా కాదు, శాశ్వతంగా!... సురేఖా! ఒకవిధంగా అవి మీ నగలే! అడ్డు చెప్పక తీసుకో. బావగారికి శిక్ష తగ్గించిన దానవవుతావు.... మామగారూ! పదేళ్ళ క్రితం మీరు ఏభై ఎకరాల భూస్వామి. ఇప్పుడు అదెకరాలే మిగిలాయి. క్రమంగా భూమి అమ్మేసి ఈ నగలు కొంటూ వచ్చినట్టు నిరూపించవచ్చు...." పరిష్కారం సూచించాడు మురళి.

మనస్ఫూర్తిగా ఎవరికీ నచ్చక పోయినా, ఇక గత్యంతరం లేదు. దారి ఖర్చులకు కొంతడబ్బు మినహాయించి మిగిలిన డబ్బూ, నగలూ సురేఖ పెట్టెలో ఉంచేసింది సుభద్ర.

అంతలో... గుమ్మంలో... జీప్.

రెండు గంటలు అందర్నీ అన్ని విధాలా ప్రశ్నించి, రామయ్య వాంగ్మూలాన్ని ఆమోదించారు అధికారులు.

ఏవో పత్రాల మీద రాంగో సంతకాలు తీసుకున్నారు. ఈ నగలు తనవి కావనీ, రామయ్య గారు సురేఖకు చేయించినవనీ — రాంగో చేత స్టేట్‌మెంట్ రాయించుకున్నారు. అతడు కట్టవలసిన పన్నూ, జుల్మానా! — బెజవాడలోని ఆస్తిని మదింపు వేశాక — తెలియజేస్తామని వెళ్ళిపోయారు అధికారులు.

ఇక ఆ ఇంట ఉండడానికి ముఖం చెల్లక వెంటనే బయలుదేరి స్వగ్రామం వెళ్ళిపోయాడు రాంగో సకుటుంబంగా.

తనకిచ్చిన రెండువేలూ మామగారికి ఇచ్చేశాడు మురళి — వెంటనే అప్పు తీర్చి వేయమంటూ.

రామయ్య సంకోచించాడు.

"నా ముచ్చట కోసం మీరు ఇక్కట్లు పడకూడదు, మామగారూ! అందరూ హాయిగా కూర్చుని సరదాగా భోజనాలు చేస్తూంటే ఉండే ఆనందం — ఈ రెండువేలలోనూ ఉందా బావా? అన్నగారిచ్చేసిన డబ్బు కూడా ఉంది కదా వెళ్ళి బాకీ విముక్తులై రండి"

ఆనందంతో ఆయన నోట మాట రాలేదు. హృదయం ఉప్పొంగి పోతోంది. కళ్ళు మెరిసి పోతున్నాయి.

మురళిలో సాక్షాత్తూ ఆ మురళీ కృష్ణుడే కనిపించాడాయనకు. కళ్ళుతుడుచుకుని అప్పు తీర్చడానికి వెళ్ళాడాయన.

"ఇదంతా అద్భుతంగా ఉంది! నమ్మశక్యం గాకుండా ఉంది. ఆలోచిస్తుంటే..." సురేఖ స్వరంలో ఆనందమూ, ఆశ్చర్యమూ దోబూచులాడుతున్నాయి.

వండ్రప్రచండ వడగాడ్పు — పిడుగంత వేగంగానూ సాగి పోయింది. మళ్ళా వసంతం వచ్చింది.

అందరూ మళ్ళా ఎవరి పనులలో వారు మునిగి పోగా హాలులో సురేఖా, మురళి మిగిలారు.

"ఆ అధికారులలో నీలం షర్టు ఆయన— నీ వైపు చూసిన చూపులూ వాళ్ళని సాగనంపుతూ ఆయనకు నీవుచెప్పిన వీడ్కోలు తీరూ చూడగా..." సురేఖ స్వరంలో ఇంకా ఆశ్చర్యం తొలగిపోలేదు.

ఆమె ఇంకా ఏదో గొణుక్కుంటూ ఉండగానే మబ్బులు తొలగి పోయినట్టు ఆమె కళ్ళు తళుక్కుమన్నాయి.

"బావా! ఆరోజు నీవు పొరుగు ఇంటికి వెళ్ళి ఎవరికో ఫోన్ చేశావు కదూ?..." సాలోచనగా అడిగింది.

పట్టుబడిన దొంగలా నవ్వాడు మురళి.

"చెప్పు, బావా, ఆ నీలం షర్టు ఆయనకే కదూ ఫోను చేశావు? ఆ ఆఫీసరు నీ స్నేహితుడు కదూ ?"

మళ్ళా నవ్వేశాడు మురళి.

"చెప్పు బావా! నా ఊహ నిజమేనా?"

"రవి గాననిచో, రచయిత్రి గాంచు! నీ ఊహ తప్పుతుందా? నాటకాలు చెప్పడం నా వృత్తి. న్యాయం కోసం జీవితంలో నాటకం ఆడడం, ఆడించడం — నా ప్రవృత్తి! వ్యాపారంలో అతి తక్కువ కాలంలో అతి ఎక్కువ సంపాదించాడు మీ పెద్దబావ! అవసరాన్ని మించిన డబ్బు అనేక రోగాల్ని తెస్తుంది. అదీ అన్యాయార్జితం అయితే వచ్చే రోగాలూ వింతగానే ఉంటాయి. వింతరోగానికి వింత మందు తప్పదు కదా! కాని ఈ విషయం మీ అమ్మ నాన్నలకూ చెప్పకు. ఆ నగలు తీసుకెళ్ళి మళ్ళా వాళ్ళకే ఇచ్చేస్తారు.."

"సుమిత్రక్క ఆయుధాలే నాకూ శరణ్యం! మందుపోసమూ, నవ్వుసవగా!....కానీ ....పాపం... పెద బావ..."

"మీ పెద్ద బావ పేద బావ అవుతాడు. అన్యాయార్జితం అంతా వూడ్చిపెట్టుకుపోతుంది. రోగం పూర్తిగా నయం అయి, ఆరోగ్యవంతుడు అవుతాడు. మంచిదే కద!..."

"రక్షించావు బావా!" ఇష్టదైవానికిలా వినమ్రంగా చేతులెత్తి నమస్కరించింది.

"అద్సరేగాని... అన్నళ్ళా — ఆబోతులూ — కథలో నాలాంటి మంచి, కొమ్ములేని ఆబోతులు కూడా ఉంటాయని వ్రాయి!" నవ్వేశాడు మురళి.

స్వరంలో భక్తి ప్రపత్తులు తొణికిసలాడుతూండగా — "ఆబోతులలో వరాలిచ్చే సాక్షాత్తూ ఆ భోళా శంకరుని అవతారాలూ ఉంటాయని రాస్తాను" అంది. *


---

### ముక్కు

క్లియోపాత్ర అందమైన కొసంతా చిన్నది ఉన్నట్లయితే, ప్రపంచ చరిత్ర మరోక విధంగా మలుపు తిరిగి ఉండేది.

— పాస్కల్

అజంతా
టూత్ బ్రష్‌లు
కుటుంబములో
అందరికి
అనేక ఆకారములలోను,
సైజులలోనూ వైజ్ఞానికంగా
డిజైను చేయబడినవి
Ajanta




ది బొంబే బ్రష్
కంపెనీ ప్రై. లి.,
493, ఆర్థర్ రోడ్,
బొంబాయి-400 034.